క్యాబ్ శాశ్వత బంచు రాష్ట్ర ప్రభుత్వ చర్యలు

విజయవాడ, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త ప్రతినిధి): అమరావతిలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ బ్రైయ్యరల్ సర్వీస్ట్రిటీ అశ్వత బెంచ్ ఏర్పాటుకు భూ కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు ప్రారంభించింది అని సంస్థ తెలిపింది. విజయవాడలోని క్యాబ్ బెంచ్ ఏర్పాటు చేసిన ఏడాది కాలంలో 1420 కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది. 50 రోజుల సిత్యంగోలో కేసుల పరిష్కారం 146 శాతంగా నమోదైనట్లు వివరించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ సదీప్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

అమరావతిలో అశ్వత బెంచ్ ఏర్పాటు చేస్తే కేసుల పరిష్కారం మరింత సులభతరం అవుతుంది. ఏపీ పరిధిలోని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రభుత్వ పింఛనుదారులు తమ సేవలకు సంబంధించిన వివాదాల్లో విజయవాడ బెంచ్ ద్వారా సత్వర న్యాయం పొందుతున్నారు. ప్రతి నెల మూడో వారంలో ఎదు రోజుల పాటు ఇక్కడ విచారణ జరుగుతోంది.

హైదరాబాద్ బెంచ్ నుంచి సత్యులు, నిబ్బంధి వస్తున్నారు అని క్యాబ్ ప్రస్తావించింది. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ మెంబర్స్ పీఎస్‌కే కౌముది, ఆఫీసర్ ఇన్ ఛార్జ్ శాలిని మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాల కోసమే హెరిటేజ్‌పై వైకాపా తప్పుడు ఆరోపణలు

- మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త ప్రతినిధి): వైకాపా నేతలు హెరిటేజ్ సంస్థపై బురద చల్లుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఆనవ మండలిలో ప్రజా సమస్యల గురించి చర్చించాల్సిన సమయాన్ని స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. శ్రీనాథ లడ్డూ కల్తీ పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు హెరిటేజ్‌పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. తప్పుడు ఆరోపణలు చేసేవారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

ఎస్ఎల్‌బిసి టన్నెల్ నిర్మాణ పనుల పునఃప్రారంభానికి సర్వం సిద్ధం

[illegible] ఎస్ఎల్‌బిసి(శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ నిర్మాణ పనుల పునః ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ఇప్పటికే సీబీపారులతాలు వర్కవేర్లలో డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానంలో త్రుయలేరర్ కూడా విజయవంతంగా పూర్తయింది. మచ్చెర్లపల్లి బైపాస్‌లో నుంచి సొరంగంలోపల 20 కిలోమీటర్ల దాటిన తర్వాత బ్లాస్టింగ్ చేపట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 5 మీటర్ల మేర విజయవంతంగా బ్లాస్టింగ్‌ను అధికారులు పూర్తి చేశారు. టన్నెల్‌లోపల బ్లాస్టింగ్ ద్వారా వచ్చే మట్టి, రాళ్లను బయటకు తీసుకురావడంపై అధ్యయనం కొనసాగుతోంది. ఎదారి క్రితం ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన భారీ ప్రమాదం మళ్లీకి రేడు ఘటనను అధిగమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీబీపారులతాలు కొత్త వ్యూహంతో సొరంగ నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు సిద్ధమైంది.

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించిన మంత్రి నారాయణ

విజయవాడ, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త ప్రతినిధి): రాజధానిలోని ప్రధాన రహదారులు (ట్రంక్ రోడ్లు) ఎఫిలో 20275 పూర్తి చేసేందుకు ప్రణాళిక రేశామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మొదటి దశలో 67.6 కిలోమీటర్ల నిర్మాణం, గుంటూరు జిల్లాలో 14, పల్నాడులో 3, కృష్ణాలో 6, ఎన్టీఆర్ జిల్లాలో 3 గ్రామాలు, మొత్తం 26 గ్రామాల ద్వారా నిర్మాణం జరుగుతుంది. దీనికోసం టీడీఆర్ కూడా సిద్ధమయ్యింది. ఈ నిర్మాణానికి భూ సమీకరణ కూడా ప్రారంభించాం. ఆరు నెలల్లో భూ సమీకరణ పూర్తి చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. 2027 నాటికి ట్రంక్ రోడ్లు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. అసెంబ్లీలో అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. ఇన్నర్‌రింగ్ రోడ్డులో 96.2 కి.మీ పొడవు, 75 మీటర్ల వెడల్పుతో 8+4 వరుసల రోడ్డు నిర్మాణానికి డిజైన్ రేశామని మంత్రి తెలిపారు. దీని నిర్మాణం రెండు ఫేజ్‌లలో జరుగుతుంది. అది సీఆర్డీఏ విధానంలో చేపట్టనున్నట్లు తెలిపారు. రాజధానిలోని ట్రంక్ రోడ్లు మెరుగైన రవుపాయాలు ఏడీబీ, ప్రపంచ బ్యాంకు, హడ్కో, నాబార్డ్, విపిఎ సంస్థల ద్వారా రూ. 40,847 కోట్లు సమకూర్చామని మంత్రి వివరించారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు కోసం రూ సమీకరణ అయ్యాక అభివృద్ధి కోసం కనీసం 24 నుంచి 30 నెలల సమయం పడుతుందన్నారు. మొదటి ఫేజ్‌లో కేతనకొండ నుంచి వరకు, రెండో ఫేజ్‌లో నున్నకేతనకొండ వరకు నిర్మాణం జరుగుతుందని మంత్రి నారాయణ వివరించారు.

వ్యవసాయానికి 200-500 యూనిట్లు ఉచితం

రాష్ట్రంలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 22,30,703 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చర్చిన తరువాత మారు డిస్కంలు పరిధిలో 1,02,538 కనెక్షన్లు ఇచ్చామన్నారు. వ్యవసాయ సీజన్ నాటికి సెంట్రింగ్‌లో ఉన్న 46 వేల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఉచిత వ్యవసాయ కనెక్షన్ల కోసం రూ. 839.44 కోట్లు ఖర్చు చేశామన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలో 2,61,481 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామని వివరించారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వానికి రూ. 1,059 కోట్లు ఆదా అవుతుందన్నారు. ఎఫిలో నుంచి సీవర్స్‌కు 200 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఏపీఆటోమేటిఫిలో పరిధిలో లైన్‌మెన్‌లు కొరతపై బుందారు సత్యానందరావు అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇస్తూ ఆ పోస్టులు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఎర్త్ అసిస్టెంట్‌లు 581, జూనియర్ లైన్‌మెన్ పోస్టులు 260, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు 1084, లైన్‌మెన్ పోస్టుల్లో 22 ఖాళీలు ఉన్నాయన్నారు. పనిచేసేవారుకు మెరుగైన వేతన కోసం త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. పనిచేసేవారుకు సొలభ్యం కోసం అవుట్ సోర్సింగ్ విధానంలో 8770 మంది పని చేస్తున్నారన్నారు. లోక్ ఆధారంగా విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు

ఈ బడ్జెట్ ప్రతిపాదనలు చంద్రబాబు విజనరీ, పవన్‌కల్యాణ్ స్ట్రాటెగి రంగరించుకుని తేనెనుల్లు ఉందని బడ్జెట్‌పై చర్చలో భాగంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూజా తెలిపారు. వైద్యారోగ్య రంగంలో గతంలో ఎన్నడూలేనంత అభివృద్ధి చేశారన్నారు. విద్యారంగంలో మంత్రి లోకేష్ చేస్తున్న కృషి మరువలేనిదని, జీరో సున్నత అన్నాయం అని తెలిపారు. సామాన్యుడికి విద్యా విధానం, ప్రతి మండలంలోనూ ఒక డిగ్రీ కళాశాల ఉండేలా చూడాలని కోరారు. కనుపూరు ఎమ్మెల్యే తోటపల్లి బుగ్గన్నగారు మాట్లాడుతూ.. వెనకబడిన తరగుడల వారికి, గిరిజనులకు బడ్జెట్ కేటాయింపులు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ.. జలవనరుల అభివృద్ధి ద్వారా రాష్ట్రం మండుటెకలతుంటుంది, అయితే అదే సందర్భంలో జలవనరులశాఖలో పూర్తయిన ప్రాజెక్టులు చాలా ఉన్నాయని తెలిపారు. వాటిని పూర్తి చేయడం ద్వారా అధిక రాన్నాలు ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను చాదుగోడం ద్వారా విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. పెట్టుబడి ఖర్చును రూ.48 వేల కోట్లకు పెన్చి రూ. 36 వేల కోట్లకు సరిచేశారని అన్నారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని నెట్టివేసిందని తెలిపారు. రుద్రపాలు, చనమర్లపాడ్ పాలంలో రాష్ట్రం మండుగెకలతోనుంది అన్నారు. ఎమ్మెల్యే బందారు సత్యానందరావు మాట్లాడుతూ గత పాలన మొత్తం అప్పులతో సాగింది. దీనిని తీసివేసి అన్నారు. బంగారు బాతుగలిగి అమరావతిని నర్మాణాలను చేశారని తెలిపారు. తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పాలే లేకుండా నెయ్యి తయారు చేశారని, చేపడికి చేసిన తప్పులు అధికారం కోల్పోయారని అన్నారు. ధాన్యసేకరణ సరైన రీతిలో కొనుగోలు చేయకుండా రైతులను వైసిపి పాలకులు మోసం చేశారని అన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ద్వారా విద్యార్థులకు కుమిపుచుంటా అప్పం పెరుగుతున్నామని అన్నారు. జుబుమలో పాలన గతంలో ఎన్నడూ జరగలేదని తెలిపారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ.. అర్హులైన విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆరోగ్యం కూడా సమాజానికి అవసరమని తెలిపారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఎత్తిన్నలో గిరిజన విద్యార్థులకు ఆరోగ్యం, విద్య అత్యంత అవసరమని అన్నారు. సింగనమల ఎమ్మెల్యే బందారు శ్రావణి మాట్లాడుతూ బడ్జెట్ ప్రతిపాదనలు ప్రతి మహిళా అభివృద్ధి దిశలోనుకు దీటుగా ఉందని అన్నారు.

చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అంటారా?: మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త ప్రతినిధి): చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అంటారా? అంటూ శాసన మండలిలో వైసిపి సభ్యుల వ్యవహారంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెరిటేజ్ సంస్థపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రతిష్ఠను దెబ్బతీయాలనే దురుద్దేశంతో వైసిపి సభ్యులు అంగీకరించడానికి ఆయన మండిపడ్డారు. ఖరారూర్ రెయిరీకి హెరిటేజ్‌కు ఎక్కడా ఎలాంటి సంబంధం లేదని గత రెండు రోజులుగా స్పష్టంగా సమాధానం ఇచ్చినప్పటికీ, అదే అంశాన్ని మళ్లీ మళ్లీ తీసుకొచ్చి సభా సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు.

ఆధారాలుంటే చూపండి: ఖరారూర్‌కు హెరిటేజ్‌కు సంబంధం ఉందని ఆరోపిస్తున్న వైసిపి నేతలు, ఒక్క చిన్న ఆధారం చూపించాలని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. కానీ ఆధారాలు చూపకపోగా, బయట ప్రెస్‌మీట్లు పెట్టి చీజ్ ప్యాకెట్లు చూపుతూ నెయ్యి ప్యాకెట్లు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడింది. చీజ్,నెయ్యి మధ్య తేడా కూడా తెలియకుండా వైసీపీ ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ మాట్లాడటం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఈ తప్పుడు ప్రచారంపై హెరిటేజ్ సంస్థ బొత్సకు లీగల్ నోటీసులు ఇస్తుందని, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనకు ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఆధారాలుంటే చర్చిద్దాం, లేకపోతే బహిరంగ ప్రచారాన్ని ఆపాలని హెచ్చరించారు. హెరిటేజ్ సంస్థ ప్రభుత్వాలకు అద్దం పెట్టుకుని వ్యాపార లావాదేవీలు జరగకూడదని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి గుర్తుచేశారు.

ప్రభుత్వాలు చేసుకో దబ్బులు దోచుకునే సంస్కృతి హెరిటేజ్‌కు కాదని, గతంలో ప్రభుత్వ భూములు కారుచౌకగా సిమెంట్ పేరుతో దోచుకున్న చరిత్ర వైసీపీకి మాత్రమే ఉందని తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ నేతల చర్యలు ఫ్యూడల్ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని, గతంలో రాయలసీమలో ఫ్యాక్షనిజం ఎలా అరికట్టామో అలాగే ఇప్పుడు కూడా ప్రజల ఆస్తి మారాలను దెబ్బతీయాలనే ప్రయత్నాలను సహించబోమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. దీని తోటలు కట్ చేయడం, అష్టుల ధ్వంసం చేయడం వంటి పాత పద్ధతులే ఇప్పుడు సంస్థలపై బనాయించి దాడులు చేయడంగా మారాయని మండిపడ్డారు. శాసనమండలిలో ప్రతిరోజూ ఒకే అంశాన్ని తీసుకొచ్చి వాయిదా తీర్మానాలతో సభను ఇబ్బందికి గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మంత్రి హెచ్చరించారు. ఆధారాలుంటే బేబుల్లు పెట్టండి, లేదంటే బహిరంగ ప్రచారం మానేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నాలుగు కార్మిక కోడ్‌ల అమలుపై అభిప్రాయాలను ఆహ్వానించిన కార్మిక శాఖ

విజయవాడ, ఫిబ్రవరి 19(ప్రభాతవార్త ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌ల అమలు ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ అభ్యంతరాలు, సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానించింది. ఈ సంస్థరణలు కార్మిక చట్టాలను సరళీకరించి ఆధునికీకరించడం లక్ష్యంగా చేపట్టినవని శాఖ తెలిపింది. కార్మికుల హక్కులను రక్షిస్తూ పరిశ్రమలకు సులభతరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన అజెండాగా పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా సమీకరించింది. అవి- కోడ్ ఆన్ వేజెస్, 2019: ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020: కోడ్‌ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020: ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్, 2020: ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, సాంకేతిక మార్పులు, మారుతున్న ఉపాధి విధానాలకు అనుగుణంగా ఈ కోడ్‌లు రూపొందించబడ్డాయి. ఇవేక చట్టాలను నాలుగు సమగ్ర కోడ్‌లుగా మార్చడం, సింగిల్ రిజిస్ట్రేషన్, సింగిల్ లైసెన్స్, సింగిల్ రిటర్న్ విధానం ద్వారా అనుసరణ భారాన్ని తగ్గించడం ముఖ్య లక్ష్యాలు. కనీస వేతనాలను అందరికీ వర్తింపజేయడం, వేతన రక్షణను బలోపేతం చేయడం, అసంఘటిత, గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు సామాజిక భద్రత విస్తరించడం కూడా ఈ సంస్కరణల భాగం. డిజిటల్ వ్యవస్థలు, వెబ్ ఆధారిత తనిఖీలు ద్వారా పారదర్శకత పెంచు, కొన్ని నేరాలకు శిక్షల సరళీకరణ, వివాదాల పరిష్కారానికి వ్యవస్థీకృత విధానాలు, కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమానికి మెరుగైన నిబంధనలు ఈ కోడ్‌లలో ఉన్నాయి. 2025 డిసెంబర్ 30న కేంద్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ రూల్స్‌ను విడుదల చేసింది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020, కోడ్ ఆన్ వేజెస్, 2019 కింద ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ నోటిఫికేషన్లు కార్మిక శాఖఅధికారుల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగులు, కార్మికులు, యజమానులు, ట్రేడ్ యూనియన్లు, పరిశ్రమ సంఘాలు, పౌర సమాజ సంస్థలు, సాధారణ ప్రజలు డ్రాఫ్ట్ నిబంధనలను పరిశీలించి, సూచనలు గడువులోగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని కార్మిక శాఖ కోరింది. అభ్యంతరాలు, సూచనలు లిఖితపూర్వకంగా గా కమిషనర్ ఆఫ్ లేబర్‌కు లేదా నోటిఫికేషన్ పేర్కొన్నట్టు అధికార ఈమెయిల్/ పోర్టల్ ద్వారా పంపవచ్చు. గడువులోగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి తుది నియమాలు రూపొందిస్తామని అధికారులు తెలిపారు. కార్మికులు, పరిశ్రమలు ప్రయోజనాలు దృష్ట్యా ఉండేలా సమతుల్యంగా అమలు చేయడమే ఈ సంస్థరణల లక్ష్యమని శాఖ స్పష్టం చేసింది. సూచనలు సమర్పించేందుకు దిదిరి తేదీ 15 మార్చి 2026 కాగా, కోడ్ ఆన్ వేజెస్, 2019కు సంబంధించిన సూచనలు సమర్పించేందుకు 30 మార్చి 2026ను గడువుగా నిర్ణయించారు.



28న టిటిడి బోర్డు సమావేశం

ఖరారైన ముహూర్తం!

తిరుమల, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త ప్రతినిధి): రాష్ట్రసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో కీలకమైన అభివృద్ధిపనులు చేపట్టేందుకు, అవసరమైన మౌలికసదుపాయాలు కొనుగోళ్లకు అనుసరించాల్సిన విధానం, టెండర్లు ఆమోదం వంటి అంశాలు చర్చించేందుకు ఈనెల 28న టిటిడి బోర్డు సమావేశం కానుంది. ఈ సమావేశంలో దేవాశీర్వచనం భక్తులకు అందించే మేలిఛాట్ వస్త్రాలు కొనుగోలు, మార్కెటింగ్ విభాగంలో మౌలికసదుపాయాలు కొనుగోలుకు టెండర్లుతోపాటు రాయన్న విద్యాసంవత్సరంలో టిటిడి విద్యాసంస్థల్లో విద్యాభోధన, హాస్టల్స్ భవనాల నిర్మాణం, మరింత మెరుగు మధ్యాహ్న భోజనం అమలు వంటి కీలక అజెండా చర్చించే అవకాశం ఉంది. టిటిడి బోర్డు సమావేశంలో ఇప్పటికే రెండు రద్దులు వాయిదాపడింది. సాధారణంగా పిబ్రవరి/ మార్చిలో జరిగే టిటిడి బోర్డు సమావేశం వార్షిక బడ్జెట్‌కు సంబంధించి ప్రతిపాదనలు, ఆమోదం తోపాటు పలు కీలక నిర్ణయాలు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరుకు చర్చించడం జరుగుతుంది. ఈనెల 3వ తేదీ టిటిడి బోర్డు సమావేశం జరగాల్సి ఉండగా టిటిడి ఇఒ జవహర్‌కుమార్ సింఘాల్ బదిలీతో వాయిదా పడింది. మళ్లీ 23న జరిగేలా ఆతేదీ రూపొందించారు. అయితే కొన్ని అనివార్య కారణాలతో దిదరు 28వ తేదీకి మార్చుకోవడం. మరి 2026-27 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలు ఉంటాయా, ఉద్యోగుల భర్తీ, టెండర్లు ప్రక్రియ వంటి అంశాలు చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. మేలిఛాట్ వస్త్రాల కొనుగోళ్లకు టెండర్లు ఆమోదం తెలుపనున్నారు.

200 మందికి ఉచితంగా మూర్చేళ్లపాటు సివిల్స్‌లో శిక్షణ

బ్రోచర్‌ను విడుదల చేసిన మంత్రులు సత్యకుమార్,పార్థసారథి

విజయవాడ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త ప్రతినిధి): ఉచిత సివిల్స్ శిక్షణ దరఖాస్తుల స్వీకరణ బ్రోచర్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సమాచార శాఖ మంత్రి పార్థసారథి సరిహద్దులలో గురువారం విడుదల చేశారు. మంత్రి సత్యకుమార్ చాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. దలపాని బలరాజుపాల్ ఆధాడీ ద్వారా ఎంపిక కాలోయే 200 మంది అభ్యర్థులకు మూర్చేళ్లపాటు ఉచిత వసతి, శిక్షణ ఇవ్వనున్నట్టు మంత్రులు ప్రాగాశించారు. యుపిఎస్‌సి, ఎపిఎస్‌సి వంటి ఇతర ఉద్యోగ నియామకాలకు అభ్యర్థులను సన్నద్ధం చేస్తామని దార్లో లక్ష్యమని వెల్లడించారు. 200మందిలో వంద మంది అమ్మాయిలు ఉంటారని పేర్కొన్నారు. వచ్చే నెల 15న అమ్మాయిలు, ఏప్రిల్ 5న యువకులకు రాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. విజయవాడలోని కేంద్రంలో అమ్మాయిలకు, విసుగోరంలోని కేంద్రంలో అబ్బాయిలకు శిక్షణ ఇస్తారు. ప్రమాణ సహకార సేవలకు చలపాని బలరాజు ప్రసాద్ అభ్యర్థులకు ఉచిత భోజన, సదుపాయాన్ని కల్పిస్తుందగా దార్లో లక్ష్యమని ఐ.ఎ.ఎస్ స్టడీ సర్కిల్ వారు ఉచితంగా శిక్షణ ఇస్తారు. ఓట్స్ అభ్యర్థికి మూర్చేళ్లపాటు ఉచిత వసతి, బస సదుపాయాలతో శిక్షణ ఇస్తామంటున్నారు. రూ.10 లక్షల వరకు వ్యయమవుతుంది. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ, కొందరంతో రాష్ట్రవరం [illegible]

వేదాశీర్వచనానికి మేల్‌ఛాట్ వస్త్రాల కొరత!

- వేదపండితుల ఆశీర్వచనం కోసం ప్రముఖుల తాకిడి

తిరుమల, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త ప్రతినిధి): కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యదర్శనంగా రూపొన్ని దర్శించుకుంటున్న ప్రముఖులు, విఐపి బ్రేక్ ప్రోటోకాల్ ముఖ్యులు అందుకునే వేదపండితుల ఆశీర్వచనాలు నాలు మేలిఛాట్ వస్త్రాల కొరత కనిపిస్తోంది. ప్రతిరోజూ ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌లో సరిమంది వరకు ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితుల వేదాశీర్వచనం అందుకోవడం జరుగుతుంది. ఇందుకు రూ 3వేల వేదాశీర్వచనం టికెట్ ముందుగానే కొనుగోలుచేస్తారు. ఈ టిక్కెట్లను తిరుమలలో బ్రేక్ దర్శిస్తుతోటాలు అదనపు ఇఒ కార్యాలయంలో జారీచేస్తారు. రోజువారీగా ఐదొవందకు వేదాశీర్వచనం టిక్కెట్లు జారీ అవుతున్నా రెండురోజులు మేలిఛాట్‌వస్త్రాలు కొరతతో ఈ సంఖ్య పరిమితమైన్నట్టు అలయ వర్గాల సమాచారం. బుధవారం కేవలం 200 టిక్కెట్లు మాత్రమే వేదాశీర్వచనం అందుకోగలిగారనేది తెలుస్తోంది. ఐదుకు ఈ సేవా భక్తులకు అందజేసే వస్త్రవస్త్రాలు అవసరమైన మేరకు సిలర్తికొరతవలనే కారణమనేది తెలుకుతూన్నది. గతంలో ఈ వస్త్రాలు కొనుగోళ్లలో భారీ ఎత్తున అవినీతి జరిగినది, తప్పుడు రరకే కొనుగోలుచేయాల్సిన మేలిఛాట్‌వస్త్రాలను అధిక రరకు టెండర్లు ఇచ్చిన నాసిరకం వస్త్రాలు అనేవి ఇప్పట్లో ఆరోపణలు. దీంతో గత టెండర్లను ఇప్పుడు టిటిడి బోర్డు రద్దుచేసిన విషయం తెలిసిందే.

మార్కాపురంలోని స్వాగతం పలకడంతోటాలు వేదాశీర్వచనం చేసుకుంటే మేలిఛాట్ వస్త్రాలను బహుమానంగా అందిస్తారు. మార్కెట్లో నాణ్యమైనవి కూడా 300-350రూపాయలు ఉండగా ఈ శాలువలను గత టిటిడి బోర్డులోని పెద్దలు, ప్రొక్యూర్‌మెంట్‌లో కుమిలోగా అధికారులు ఏకంగా నాలుగురెట్లు పెంచి 1,300రూపాయలు వెచ్చించి కొనుగోలుచేశారనే ఇబేవ ప్రస్తుత బోర్డు తేల్చిన లెక్కలు. ఈ నేపథ్యంలో టెండర్లను రద్దుచేయడంలో శాలువల కొరత ఏర్పడింది. ఇప్పటికే ఈ టెండర్లు ఆమోదించాల్సి ఉండగా బోర్డు సమావేశం జాప్యం కారణంగా మేలిఛాట్‌వస్త్రాల కొనుగోళ్ళ టెండర్లు ఆలస్యం జరిగింది. ఈనెల 28వతేదీ జరగబోయే టిటిడి బోర్డు సమావేశంలో ఈ అంశంపర్యన్న రానుంది.

ఇండియన్ బ్యాంక్
Indian Bank
తూర్పు కార్యాలయం, రామకృష్ణ 36 రోడ్డు నెం.02 పిఎన్ బి బిల్డింగ్, లబ్బీపేట, విజయవాడ-520010.

AMTZ విశాఖపట్నం బ్రాంచ్ బిల్డింగ్ ఫర్నిషింగ్, బాబా కేటరింగ్ & ఎలక్ట్రికల్ వర్క్స్ కొరకు టెండర్లను ఆహ్వానించుటకు నోటీసు

AMTZ (ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్), విశాఖపట్నం బ్రాంచ్ యొక్క బిల్డింగ్ ఫర్నిషింగ్, బాబా కేటరింగ్ & ఎలక్ట్రికల్ వర్క్స్ కొరకు టెండర్లను కోరుచున్నది. ఆసక్తి గల బిడ్డర్లు తమ ప్రతిపాదనలను ఇండియన్ బ్యాంక్ యొక్క ఇండియన్ బ్యాంక్ 2 నెలల కిస్తీలు (బిడ్డింగ్ & ఫైనాన్షియల్ బిడ్) క్రింద పేర్కొన్నట్లు ఆహ్వానిస్తున్నది.

పైన తెలిపిన పనులకొరకు సంబంధించిన ఇండియన్ బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.bank.in నందు పేర్కొనబడినట్లు, పి.ఆర్.ఓ నెంబర్ మరియు పేర్కొన్న ఇండియన్ బ్యాంక్ యొక్క ఇండియన్ బ్యాంక్ 2 నెలల కిస్తీలు (బిడ్డింగ్ & ఫైనాన్షియల్ బిడ్) క్రింద పేర్కొన్నట్లు ఆహ్వానిస్తున్నది.

ఇట్టి టెండర్ పత్రాలను సంబంధిత బ్రాంచ్ నుండి రూ. 250/- (రూపాయలు) చెల్లించి పొందగలరు. టిడిఆర్ నమోదుచేసుకోవడానికి చివరి తేదీ: 07.03.2026. మరిన్ని వివరాల కొరకు మా వెబ్‌సైట్ www.indianbank.bank.in నందు సందర్శించగలరు. పి.ఆర్.ఓ నెంబర్ తెలియజేయకుండా ఏ టెండర్నైనా బ్యాంక్‌కు ఏ కారణం చూపకుండా తిరస్కరించే హక్కు కలదు అని తెలియజేస్తున్నాము.

సం/-జోనల్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పర్యావరణ నీటి నాణ్యత మరియు పారిశుద్ధ్య శాఖ
ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

తేదీ: 17.02.2026

ఆసక్తిగల వ్యక్తులు/సంస్థలు ఆన్‌లైన్ వారే 1 నవంబరు ఉదయం 10.00 గం. నుండి మధ్యాహ్నం 12.00 గంటల మధ్యలో ఇవ్వబడిన టెండర్ నోటీసు ప్రకారం ఇట్టి టెండర్లు ఆన్‌లైన్ ద్వారా సమర్పించగలరు. టెండర్ ఫీజు రూ. 31,000/- మరియు 27.02.2026 రా. 4.00గం.ల వరకు. ఆన్ లైనులో e-పేమెంట్ పోర్టల్ http://www.apcpcpollution.net.gov.in లో చూడవచ్చు. పోర్టల్ నెం. 9100120814.

సంతకం: కార్యదర్శులు మరియు సీఈఓ